కేసీఆర్ హయాంలోనే పేదలకు న్యాయం

మిరుదొడ్డి, ఫిబ్రవరి 15 : కేసీఆర్ హయాంలోనే రాష్ట్రంలోని పేదలకు న్యాయం జరిగిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు తోట కమలాకర్‌రెడ్డి అన్నారు. మిరుదొడ్డి టౌన్‌కు చెందిన పేద వధువు అంజలికి శనివారం రూ.10వేల ఆర్థికసాయం, బియ్యం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలకు ఒక్క సంక్షేమ పథకం అందడం లేదని ఆరోపించారు. ఇటీవల మృతిచెందిన అనంతోజి నర్సింహాచారి కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి, మాజీ ఎంపీటీసీలు స్వామి, బైరయ్య, నాయకులు మల్లయ్య, ఐలయ్య, కుమార్, ఎల్లం, చంద్రారెడ్డి, సాయికుమార్, నర్సింహులు పాల్గొన్నారు.

పేద వధువుకు ఆర్థికసాయం అందజేస్తున్న తోట కమలాకర్‌రెడ్డి

భాస్కర్ మృతి బీఆర్ఎస్‌కు తీరనిలోటు

చేర్యాల, ఫిబ్రవరి 15: పట్టణానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పనిచేసిన భాస్కర్ మృతి పార్టీకి తీరనిలోటని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. భాస్కర్ మృతిచెందడంతో ఆయన కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఫోన్‌లో పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో అకస్మాత్తుగా మృతిచెందిన భాస్కర్ అంత్యక్రియలు శనివారం చేర్యాల పట్టణంలో నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకుడు భాస్కర్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ముస్త్యాల నాగేశ్వర్‌రావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ పుర్మ వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి, సీనియర్ నాయకులు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, ముస్త్యాల బాల్‌నర్సయ్య, ఎల్లేషా, యూత్ ఇన్‌చార్జి శివగారి అంజయ్య, మంచాల కొండయ్య, ఏర్పుల మహేశ్, బూరగోని తిరుపతిగౌడ్, భూమిగారి రాజేందర్‌తో పాటు పట్టణ, మండల ముఖ్యులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

భాస్కర్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆరు గ్యారెంటీలు అడిగితే అక్రమ కేసులా?

మిరుదొడ్డి(అక్బర్‌పేట-భూంపల్లి), ఫిబ్రవరి 15: ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తే ప్రభుత్వం అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నదని మిరుదొడ్డి మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ.అహ్మద్ అన్నారు. మంత్రి కొండా సురేఖ దుబ్బాక నియోజకవర్గ పర్యటనలో భాగంగా భూంపల్లి పీఎస్‌లో బీఆర్ఎస్ నాయకులపై కేసులు నమోదయ్యాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు శనివారం భూంపల్లి పీఎస్‌లో సంతకాలు పెట్టిన అనంతరం వారు విలేకరులతో మాట్లాడారు. దుబ్బాక నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేయాలని మంత్రి కొండా సురేఖను అడిగినందుకు బీఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు నమోదు చేశారని ప్రశ్నించారు. రైతులకు రైతు భరోసా ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ కో-ఆప్షన్ సభ్యుడు అహ్మద్, బీఆర్ఎస్ నాయకులు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత

కొమురవెల్లి, ఫిబ్రవరి 15: మండల కేంద్రానికి చెందిన పలువురు అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందారు. బాధితులకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు శనివారం లబ్ధిదారులకు బీఆర్ఎస్ నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సిలువేరు సిద్ధప్ప, నాయకులు తలారి కిషన్, ముత్యం నర్సింహులుగౌడ్, గొల్లపల్లి కిష్టయ్య, మాజీ ఉపసర్పంచ్ కొండ శ్రీధర్, పోతుగంటి కొంరెల్లి, అన్నబోయిన రవీందర్, గజ్జే వెంకటేశ్ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మందకృష్ణకు శుభాకాంక్షల వెల్లువ

రాయపోల్,ఫిబ్రవరి 15 : ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏండ్లు పోరాటం చేసి పద్మశ్రీ అవార్డు అందుకున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగను శనివారం హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అయ్యగాల్ల రవి ఆధ్వర్యంలో వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 ఏండ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేసిన మందకృష్ణకు పద్మశ్రీ అవార్డు రావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు మల్లేశం, రామచంద్రం, లక్ష్మణ్,రాజు,రామోలస్వామి, చిరంజీవి, పుర్రనర్సింహులు, నర్సింగరావు, స్వామి, యాదగిరి, శ్రీను, నాగరాజు, రవీందర్, గణేశ్ పాల్గొన్నారు.

మందకృష్ణను సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రవి తదితరులు

రామలింగేశ్వరస్వామి కల్యాణానికి ఏర్పాట్లు

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి 15: ధూళిమిట్ట మండలంలోని బెక్కల్ రామాచల క్షేత్రంలో కొనసాగుతున్న రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 17న జరిగే భ్రమరాంబిక సహిత రామలింగేశ్వరస్వామి కల్యాణోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ చైర్మన్ చొప్పరి మల్లేశం, ఆలయ డైరెక్టర్ ఇమ్మడి శోభాపురుషోత్తంరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు సిద్ధాపురం శివప్ప తెలిపారు. శనివారం గుట్టపై కల్యాణోత్సవ ఏర్పాట్లను ఆలయ పాలకమండలి సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్యాణోత్సవానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రామలింగేశ్వరస్వామి కల్యాణానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి తీర్థ ప్రసాదాలు తీసుకువెళ్లాలని కోరారు. కార్యక్రమంలో సాయిబాబా ఆలయ వ్యవస్థాపకుడు ఎర్ర రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కల్యాణోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఆలయ పాలకమండలి సభ్యులు

దుండగులను కఠినంగా శిక్షించాలి

గజ్వేల్, ఫిబ్రవరి 15: దేశంలో దళితుల ఎదుగుదలను చూసి జీర్ణించుకోలేకపోతున్నారని, బుల్లెట్ బండి నడిపితే దళిత విద్యార్థి చేతులు నరకడం దారుణమని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి ఎగొండస్వామి అన్నారు. తమిళనాడులోని దళిత విద్యార్థి చేతులు నరికిన దుండగులను కఠినంగా శిక్షించాలని కోరుతూ శనివారం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిగ్రీ చదువుతున్న దళిత విద్యార్థి అయ్యస్వామి తన బుల్లెట్‌ను నడపటాన్ని జీర్ణించుకోలేక తోటి అధిపత్య కులాలకు చెందిన విద్యార్థులు దాష్టికానికి పాల్పడి చేతులు నరకడాన్ని తీవ్రంగా ఖండించారు. దుండగులపై ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు చంద్రం, అరికుల్, మల్లేశ్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న డీబీఎఫ్ నాయకులు

మెనూ ప్రకారం భోజనం అందించాలి

- గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ మనుచౌదరి

గజ్వేల్, ఫిబ్రవరి 15: గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు తెలుసుకునేందుకు శనివారం ప్రజ్ఞాపూర్ సమీపంలోని పాతూర్ మార్గంలో ఉన్న మహాత్మాజ్యోతిబాఫూలే బీసీ గురుకుల పాఠశాల,కళాశాలను కలెక్టర్ ఎం.మనుచౌదరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు సౌకర్యాల విషయంతో రాజీపడకుండా కొత్తడైట్ మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. 484 మంది విద్యార్థులు ఉన్న గురుకులానికి కావాల్సిన సౌకర్యాలపై ఆరా తీశారు. ఇడ్లీపాత్రలు, వంటపాత్రలు కావాలని, డార్మెటరీలో కిటికీలు, డోర్లు రిపేర్ చేయాలని సిబ్బంది కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. అనంతరం డార్మెటరీ, వంటగది, స్టోర్‌రూములో నిల్వ ఉన్న పప్పులు, బియ్యాన్ని పరిశీలించారు. కొత్త డైట్ మెనూ అమలు చేయాలని సామగ్రి దొరకడం లేదని సాకులు చెప్పితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. స్టోర్ రూమ్‌లో కాలం చెల్లిన వస్తువులు వాడకూడదని సూచించారు. తరగతి గదిలో కాసేపు విద్యార్థులతో మాట్లాడారు. టెన్త్ బోర్డు పరీక్షలు దగ్గర్లోనే ఉన్నందున ప్రతి ఒక్కరూ బాగా చదువుకొని పరీక్షలకు సిద్ధం కావాలని, సమయాన్ని వృథా చేయవద్దని తెలుపుతూ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రవణ్‌కుమార్, ఎంపీడీవో ప్రవీణ్ పాల్గొన్నారు.

పప్పులు, నూనె ప్యాకెట్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ మనుచౌదరి

ఇసుక తరలింపును అడ్డుకున్న రైతులు

చేర్యాల, ఫిబ్రవరి 15: మండలంలోని ఆకునూరు శివారు రుద్రాయపల్లి వాగు నుంచి కాశేగుడిసెలకు చెందిన పలువురు ఇసుక తరలించేందుకు యత్నించడంతో వాగు పరిసర ప్రాంతాల రైతులు శనివారం అడ్డుకున్నారు. కాశేగుడిసెలకు చెందిన మాజీ ప్రజాప్రతినిధి వాగు నుంచి ఇసుక తరలించేందుకు జేసీబీ, ట్రాక్టర్లు తీసుకుని రావడాన్ని గమనించిన పలువురు రైతులు హుటాహుటిన వాగు వద్దకు వెళ్లి ఇసుక తీయవద్దని, ఇప్పటికే తమ బోరుబావుల్లో నీరు తగ్గిందని, వాగు నుంచి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తీసుకుపోతుండడంతో వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే దారి గుంతలమయంగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి ఇసుకు తీసుకుపోయేందుకు యంత్రాలు ఎందుకు తీసుకువచ్చారని, గ్రామ అవసరాల పేరిట ఇతర ప్రాంతాలకు ఇసుకును అక్రమంగా రవాణా చేసి సొమ్ము చేసుకునేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు. రైతులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఇసుకను తీసుకుపోయేందుకు వచ్చిన వ్యక్తులు అక్కడి నుంచి వెళ్లిపోయారు.

రుద్రాయపల్లి వాగు నుంచి ఇసుక తీయవద్దని నిరసన వ్యక్తం చేస్తున్న రైతులు

డీసీసీబీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

గజ్వేల్, ఫిబ్రవరి 15: జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్ బ్యాంకు మేనేజర్ సౌభాగ్య కోరారు. శనివారం మండలంలోని అహ్మదీపూర్‌లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. లాకర్ సౌకర్యం ఉంటుందన్నారు. పాడి పరిశ్రమ, గొర్రెల పెంపకం, కూరగాయల పందిర్లు, ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, బోరు మోటర్లు, ఎడ్యుకేషన్ లోన్లు, మహిళా సంఘాలకు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, బ్యాంకు అధికారులు రాజశేఖన్, శ్రీకాంత్, సీఈవో బాలయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బ్యాంకు మేనేజర్ సౌభాగ్య

గురుకులంలో ఐల్యాబ్ ప్రారంభం

వర్గల్, ఫిబ్రవరి 15: వర్గల్ మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల బాలికల డిగ్రీ కళాశాలలో శనివారం పీపుల్ ఫర్ అర్బన్ అండ్ రూరల్ ఎడ్యుకేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఐల్యాబ్‌ను ఆ సంస్థ సీఈవో శైల తల్లూరి ప్రారంభించారు. అనంతరం తెలంగాణ గురుకుల విద్యాసంస్థల అధికారి సైదులు మాట్లాడుతూ కళాశాలల్లో త్వరలోనే జాతీయ సదస్సు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ భాస్కర్‌రావుతో పాటు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఐల్యాబ్‌ను ప్రారంభిస్తున్న శైల తల్లూరి

టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి 15: ధూళిమిట్ట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న సుమారు 50 మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన ధూళిమిట్ట డెవలప్‌మెంట్ ఫోరం(డీడీఎఫ్) ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా డీడీఎఫ్ ప్రతినిధులు మాట్లాడుతూ పదో తరగతి వార్షిక పరీక్షలో ఉత్తమ మార్కులు సాధించి తల్లిదండ్రులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేసిన డీడీఎఫ్ ప్రతినిధులకు హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో డీడీఎఫ్ ప్రతినిధులు శివకుమార్, కృష్ణ, రాజు, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ధూళిమిట్టలో విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేస్తున్న డీడీఎఫ్ ప్రతినిధులు

సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో విజేతలకు బహుమతులు

హుస్నాబాద్, ఫిబ్రవరి 15: హుస్నాబాద్‌లోని టీజీఎస్ మోడల్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో టెన్త్ విద్యార్థులకు శనివారం నిర్వహించిన సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో విజేతలకు ప్రిన్సిపాల్ విశ్వనాథ్ బహుమతులు అందజేశారు. విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచేందుకే ఇలాంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు నిర్వాహకుడు గంగిశెట్టి జగదీశ్వర్, ఉపాధ్యాయులు శ్రీనివాస్ వెంకన్న, ప్రియంవద, జహీర్, రమణ, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పాలనలో రైతుల అరిగోస

కొమురవెల్లి, ఫిబ్రవరి 15: కాంగ్రెస్ పాలనలో రైతులు అరిగోస పడుతున్నారని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు తలారి కిషన్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం కొమురవెల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ఎండాకాలం రాకముందే రైతులకు నీటిక ష్టాలు మొదలయ్యాయన్నారు. శాసనసభ సమావేశాలు జరిగినప్పుడు తపాస్‌పల్లి రిజర్వాయర్ ద్వారా ఈ ప్రాంతంలోని చెరువులు నింపాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి నిండు అసెంబ్లీలో ప్రభుత్వానికి విన్నవించినా నిర్లక్ష్యం వహిస్తున్నదని విమర్శించారు. వెంటనే తపాస్‌పల్లి రిజర్వాయర్ ద్వారా చెరువులు, కుంటలు నింపి రైతాంగాన్ని ఆదుకోవాలని లేని పక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ సిలువేరు సిద్ధప్ప, నాయకులు గొల్లపల్లి కిష్టయ్య, ముత్యం నర్సింహులుగౌడ్, మాజీ ఉపసర్పంచ్ కొండ శ్రీధర్, పోతుగంటి కొంరెల్లి, రవీందర్, దాసరి మచ్చేందర్, గజ్జే వెంకటేశ్, దాసరి బాబు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

కన్నుల పండువలా విగ్రహప్రతిష్ఠాపన

హుస్నాబాద్, ఫిబ్రవరి 15: హుస్నాబాద్ పట్టణంలో నూతనంగా నిర్మించిన వేంకటేశ్వరస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన హోత్సవం కన్నుల పండువలా జరుగుతున్నది. శనివారం విగ్రహాలు, ఉత్సవ విగ్రహాలకు వేదపండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ వేడుకలకు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. మంత్రిని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సన్మానించారు. ఆలయ కమిటీ సభ్యులతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనలో పూజలు చేస్తున్న మంత్రి పొన్నం

మ్యాట్రిమోనీ పేరిట మోసం

చేర్యాల, ఫిబ్రవరి 15: మ్యాట్రిమోనీ పేరిట అమ్మాయిలతో పరిచయం పెంచుకుని డబ్బులు తీసుకుని మోసం చేస్తున్న నిందితుడిని చేర్యాల పోలీసులు శనివారం అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా సీఐ శ్రీను కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఏపీలోని కర్నూలు జిల్లా బేతంచెర్లకు చెందిన గుమ్మనా వివేకానందరెడ్డి చేర్యాల పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక అమ్మాయికి మ్యాట్రిమోనీ పేరుతో లింకు పంపించాడు. లింకు ఓపెన్ చేసిన అమ్మాయి అతనితో మాట్లాడి తనకు అబ్బాయి సచ్చినట్లు తెలియజేసింది. దీంతో వివేకానందరెడ్డి ఆ అమ్మాయిని పెండ్లి చేసుకుంటానని నమ్మించి అత్యవసరంగా డబ్బులు అవసరం ఉన్నాయ ని, తర్వాత తిరిగి ఇస్తానని విడతల వారీగా అమ్మాయి దగ్గర నుంచి రూ.5,50,000 తీసుకున్నాడన్నారు. డబ్బులు తీసుకున్న అనంతరం వివేకానందరెడ్డి తన సెల్ ఫోన్ స్విచ్‌ఆఫ్ చేసుకోవడంతో పెండ్లి పేరుతో తనను మోసం చేశాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించి నిందితుడిని పట్టుకుని జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపించారు. వివేకానందరెడ్డి మ్యాట్రిమోనీ పేరుతో ఏపీతో పాటు తెలంగాణలో మరికొంతమంది అమ్మాయిల నుంచి డబ్బులు తీసుకుని మోసం చేసినట్లు తెలిపారు.

నిందితుడితో ఏఎస్సై, పీసీలు

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

మద్దూరు(ధూళిమిట్ట), ఫిబ్రవరి 15: ధూళిమిట్ట మండలంలోని జాలపల్లి గ్రామానికి చెందిన పోతన భాస్కర్ కూతురు పోతన రచనకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 18వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును గ్రామ మాజీ సర్పంచ్ చొప్పరి వరలక్ష్మీసాగర్ శనివారం బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రత్యేక కృషితో నిరుపేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ రాగుల సంపత్, నాయకులు గొడుగు జంపయ్య, జక్కు కొమురయ్య, నర్మెట కాశీరాములు, తుపాకుల పెద్దిరాజు, పోతిరెడ్డి శ్రీను, ముస్తఫా, పాలెపు కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

సీంఆర్ఎఫ్ చెక్కు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకుడు చొప్పరి సాగర్

సంత్ సేవాలాల్ చూపిన మార్గంలో పయనిద్దాం

హుస్నాబాద్‌లో సేవాలాల్ జయంతిలో మంత్రి పొన్నం ప్రభాకర్

కోహెడ: సేవాలాల్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

వర్గల్: సేవాలాల్ మహారాజ్ జయంతిలో...

హుస్నాబాద్, ఫిబ్రవరి 15: గిరిజనుల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ చూపిన మార్గంలో పయనించాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలోని బంజారా భవన్‌లో జరిగిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి, భోగ్ భండార్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. సేవాలాల్, భవానీ అమ్మవారి చిత్రపటాలకు పూలమాలవేశారు. సింగిల్ విండో చైర్మన్ శివయ్య, గిరిజన సంఘాల నాయకులు వీరన్ననాయక్, రాంబాబునాయక్, రమేశ్‌నాయక్, ఎస్పీనాయక్, భూక్యా సరోజన, భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.

పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం

హుస్నాబాద్‌లోని తిరుమల గార్డెన్స్‌లో జరిగిన నియోజకవర్గ స్థాయి పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు,. ఎమ్మెల్సీ అభ్యర్థి వి నరేందర్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని అభ్యర్థించారు.

నగరంతండాలో...

గజ్వేల్, ఫిబ్రవరి 15: సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం ఆదర్శమని ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం ఆర్‌అండ్‌ఆర్ కాలనీ నగరంతండాలో నిర్వహించిన సంత్ సేవాలాల్ జయంతికి ఆయన హాజరై మాట్లాడారు. అంతకుముందు బంజారాలు ఆర్‌అండ్‌ఆర్ కాలనీతో పాటు గజ్వేల్ పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

కోహెడలో....

కోహెడ, ఫిబ్రవరి 15: మండల కేంద్రంలోని లక్ష్మీగార్డెన్స్‌లో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని గిరిజన సంఘాల నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి కర్ర శ్రీహరి హాజరై సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు రమేశ్, బస్వపూర్, పోరెడ్డిపల్లి, ఆరెపల్లి, జుమ్లాతండాల గిరిజనులు పాల్గొన్నారు.

పూల్‌నాయక్‌తండాలో...

హుస్నాబాద్‌రూరల్, ఫిబ్రవరి 15: మండలంలోని వంగరామయ్యపల్లి పరిధిలోని పూల్‌నాయక్‌తండాలో సేవాలాల్ చిత్రపటానికి గిరిజన సంఘాల నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీమా సాహెబ్, నాయకులు భూక్యా శ్రీనివాస్‌నాయక్, శ్రీనివాస్‌నాయక్, మోహన్, అనిల్, లక్పతి, ఉమానాయక్, రవీందర్, బీమా, ప్రశాంత్, సక్రునాయక్ పాల్గొన్నారు.

దుబ్బాకలో..

దుబ్బాక, ఫిబ్రవరి15: దుబ్బాక పట్టణంలో సంత్ సేవాలాల్ జయంతి నిర్వహించారు. దుబ్బాక మండలం వెంకటగిరితండా, టేకులతండా, లాల్‌సింగ్‌తండాలకు చెందిన బంజారాలు దుబ్బాక పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. దుబ్బాక సీఐ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సబ్ రిజిస్ట్రర్ సుగుణ, బీఆర్ఎస్ నాయకులు రొట్టే రాజమౌళి, బాలకిషన్, శ్రీహరి పాల్గొన్నారు.

సిద్దిపేటలో

సిద్దిపేట టౌన్, ఫిబ్రవరి 15 : సేవాలాల్ అహింసా సిద్ధాంతాన్ని ఆచరించారని ఎమ్మార్పీ సలీం,ట్రాన్స్‌కో డీఈ శ్రీనాథ్,ఓయూ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ రవినాథ్, వైద్యుడు చందర్ తెలిపారు. సిద్దిపేట సేవాలాల్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి, మహాభోగ్ బండార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సేవాలాల్ ఉత్సవ కమిటీ, ఉద్యోగులు, గిరిజన నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నీటి సరఫరాలో అంతరాయం

గజ్వేల్, ఫిబ్రవరి 15: గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో ఈనెల 17న సాయంత్రం, 18న ఉదయం నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు మిషన్ భగీరథ కార్యనిర్వహక ఇంజినీర్ వి.శ్రీనివాస్ శనివారం ప్రకటనలో తెలిపారు. కొండపాక పంపింగ్ స్టేషన్ వద్ద హెచ్‌ఎండబ్ల్యూఎస్ వారు 17న ఉదయం ఆరు గంటల నుంచి 18న ఉదయం ఆరు గంటల వరకు మరమ్మతు పనులు చేపడుతారని, ఆ సమయాల్లో నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.18న సాయంత్రం నీటి సరఫరా పునరుద్ధరిస్తామని తెలిపారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే కార్పొరేట్ విద్య

తిప్పారంలో విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షిస్తున్న ఎంఈవో సత్తయ్య

కొండపాక(కుకునూరుపల్లి), ఫిబ్రవరి 15: ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో పాటు సమాజ భాగస్వామ్యంతో పాఠశాలలు పటిష్ఠమవుతాయని కుకునూరుపల్లి మండల విద్యాధికారి బచ్చల సత్తయ్య తెలిపారు. శనివారం కుకునూరుపల్లి మండలంలోని తిప్పారం ప్రాథమిక పాఠశాలలో జరిగిన తల్లిదండ్రుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హా